# WHAT DOES BIBLE SAY ABOUT GOING TO CHURCH?

# (ఆలయమునకు వెళ్ళుటను గుర్చి బైబిలు ఏమి చెప్పుచున్నది?)

(1)యోహాను 8:47 దేవుని సంబంధి యైనవాడు దేవునిమాటలు వినును.

(2) కీర్తన 122:1-యెహోవా మందిరమునకు వెళ్ళుదమనిజనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని.

(3) కీర్త న 84:4 నీ మందిరము నందు నివసించు వారు ధన్యులు, వారు నిత్యము నిన్ను స్తుతించుదురు.

(4) సామెతలు 13:13 ఆజ్ఞను తిరస్కరించువాడు అందు వలన శిక్షనొందును,ఆజ్ఞవిషయమై భయభక్తులు గలవాడు లాభము పొందుము.

## 1. దేవుని మాట వినుటకు,నేర్చుకొనుటకు,కోరిక కలిగియుండుట మరియు క్రైస్తవ్యమునకు ఒక గుర్తుగా వున్నదని బైబిలు చూపించుచున్నది.

దేవుని సంబంధియైన వాడు దేవుని మాట వినును.యో8:47 కాబట్టి యేసు తనను నమ్మిన యూదులతో మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుందురు. యో8:31 మీరు థెస్సలొనీకలో నున్న వారికంటే ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును, సీలయు చెప్పిన సంగతులు అలాగున్నవో లేవోనని లేఖనములు పరిశోధించుచువచ్చిరి. అ.కా. 17:11 వేలకొలది వెండి బంగారు నాణెములకంటే నీవిచ్చిన ధర్మశాస్త్రము నాకు మేలు. కీర్తన: 119:72 ఆ హేతువు చేతను మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యెంచక, అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి. గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. । థెస్సలొనికై 2:13 యెహోవా ధర్మశాస్త్రము నందానందిచుచు, దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు. కీర్తన 1:2

## II. The Bible shows that This Desire finds its fulfillment in public Worship in church

**(ఈ కోరిక ఆలయములో బహిరంగ ఆరాధన ద్వారా తృప్తి పరచబడుచున్నదని బైబిలు చూపించుచున్నది.)**

యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతషించితిని. కీర్తన 122:1

(శిష్యులు) యెడతెగక దేవాలయములో ఉండి, దేవుని స్తోత్రము చేయుచుండరి. లూకా 24:53.

(క్రైస్తవులు) అపొస్తలుల బోధయుందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును,ప్రార్ధన చేయుట యందును యెడతెగకయుండిరి.అ.కా 2:42

(క్రైస్తవులు) ఏక మనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడు కొనుచు, ఇంటింట రొట్టె విరచుచు దేవుని స్తుతించుచు, ప్రజలందరి వలన దయపొందినవారై, ఆనందముతోను, నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. అ.కా 2:46

సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచూ, ఆదినము సమీపించుట మీరు చూచిన కొలది మరియెక్కువగా ఆలాగు చేయుడి.హెబ్రీ 10:25 యెహోవా నీ నివాస మందిరమును, నీ తేజోమహిమ నిలుచు స్థలమును నేను ప్రేమించుచున్నాను. కీర్తన 26:8 సంగీతములతోను, కీర్తనలతను ఆత్మసంబంధమైన పద్యములతోను, ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.కొలస్సీ 3:16

అయితే ఆయన వారి మధ్యనుండి దాటి తన మార్గమున వెళ్లిపోయెను. అప్పుడాయన గలిలయలోని కపెర్నహూము పట్టణమునకు వచ్చి, విశ్రాంతి దినమున వారికి బోధించుచుండెను. లూకా 4:30,31

(యేసుచెప్పెను) నేను ప్రతి దినము దేవాలయములో మీయొద్ద ఉండి బోధించుచుండగా మీరు నన్ను పట్టుకొనలేదు. కృతజ్ఞతా స్తుతులతో ఆయన సన్నిధికికి వచ్చెదము. మార్కు 14:49

కీర్తనలు పాడుచు ఆయన పేరిట సంతోష గానము చేయుదుము. కీర్తన 95:2. యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని. దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును, ఆయన ఆలయములో ధ్యానించుటకును, నాజీవిత కాలమంతయు నేను యెహోవా మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతో ఆశ పడుచున్నది. అది సొమ్మసిల్లుచున్నది. జీవము గల దేవుని దర్శించుటకు నా హృదయమును, నా శరీరమును ఆనందముతో కేకలు వేయుచున్నవి. కీర్త 84:2.

## III The Bible show the Blessings that come from Hearing and learning God's world.

**(దేవుని వాక్యము వినుచుండుట, నేర్చుకొనుచుండుట వలన కలుగు ఆశీర్వాదములను బైబిలు చూపుచున్నది)**

నీ మందిరమునందు నివసించువారు ధన్యులు. కీర్త 84:4 (తిరిగి పుట్టుట) మీరు క్షయబీజము నుండి గాక దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము పుట్టింపబడినవారు(రక్షణ) రక్షించుటకు శక్తి గల వాక్యమును సాత్వికముతో అంగీకరించుడి. యాకోబు1:21 (పేతురు నీవును నీ యింటి వారందరును ఏ మాటలవలన రక్షణ పొందుదురో ఆ మాటలు అతడు నీతో చెప్పును. అ.కా. 11:14

**పరిశుద్ధపరచబడుట:** సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము. నీ వాక్యమే సత్యము. యో 17:17

**పరిశుద్ధాత్మ:** ఇది మాత్రమే మీ వలన తెలిసికొనగోరుచున్నాము. ధర్మశాస్త్ర సంబంధ క్రియలవలన ఆత్మను పొందితిరా? లేక విశ్వాసముతో వినుటవలన పొందితిరా? గలతీ 3:2

**విశ్వాసము:** కాగా వినుట వలన విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును. రోమా 10:17.

**నిత్యజీవము:** నా గొఱ్ఱెలు నా స్వరము వినును. నేను వాటినెరుగుదును? అవి నన్ను వెంబడించును. నేను వాటికి నిత్యజీవమునిచ్చుచున్నాను, గనుక అవి ఎన్నటికిని నశింపవు. ఎవడును వాటిని నాచేతిలోనుండి అపహరింపడు. యో 10:27-28 నామట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు, వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యో 5:24

**సత్యము & స్వతంత్రత:** అప్పుడు యేసు చెప్పెను. - మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేమును. యో 8:31-32

**భౌతిక విషయములు :** కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును. - 6:33

**సారాంశము:** క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తి గల పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీవెరుగుదువు. గనుక, నీవు నేర్చుకుని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకుంటివో ఆ సంగతి తెలిసికొని, వాటియందు నిలకడగా ఉండుము.

## IV. దేవుని వాక్యమును వినని వారిని బైబిలు హెచ్చరించుట

దేవుని సంబంధియైనవాడు దేవుని మాటలు వినును. మీరు దేవుని సంబంధులు కారు గనుకనే మీరు వినరు. - యోహాను 8:47.

నేడు మీరు ఆయన మాట నంగీకరించిన యెడల మీ హృదయములను కఠిన పరచుకొనకుడి . . . . . . . నలువది ఏండ్లకాలము ఆతరము వారి వలన నేను విసికి - వారు హృదయమున తప్పిపోవు ప్రజలు వారు నామార్గములు తెలిసికొనలేదని అనుకొంటిని. కావున నేను కోపించి - వీరెన్నడును నా విశ్రాంతిలో ప్రవేశింపకూడదని ప్రమాణము చేసితిని. - కీర్తనలు 95:7-11

రాబోవు దినములందు దేశములో నేను క్షామము పుట్టింతును; అది అన్నపానములు లేకపోవుట చేత కలుగు క్షమముగాక యెహోవా మాట వినకపోవుట వలన కలుగు క్షామముగా ఉండును. ఇదే యెహోవా వాక్కు. - ఆమోసు 8:11

మీ మాట వినువాడు నామాట వినును. మిమ్మును నిరాకరించువాడు నన్ను నిరాకరించును. నన్ను నిరాకరించువాడు నన్ను పంపిన వానిని నిరాకరించును. - లూకా 10:16

ఆజ్ఞను తిరస్కరించువాడు అందువలన శిక్షనొందును. ఆజ్ఞ విషయమై భయభక్తులు గలవాడు లాభము పొందును. - సామెతలు 13:13

నీవు జ్ఞానమును విసర్జించుచున్నావు. గనుక నాకు యాజకుడవు కాకుండా నేను నిన్ను విసర్జింతును. - హోషేయ4:6.

విందుకాలముందు అతడు - ఇప్పుడు సిద్ధమైయున్నది, రండని పిలువబడినవారితో చెప్పుటకు తన దాసుని పంపెను. అయితే వారందరు ఏకమనస్సుతో నెపములు చెప్పసాగిరి. మొదటివాడు - నేనొక పొలము కొనియున్నాను. అవశ్యముగా వెళ్ళి దాని చూడవలెను, నన్ను క్షమింపవలెనని నిన్ను వేడుకొనుచున్నాననెను. మరియొకడు - నేనొక స్త్రీని వివాహము చేసికొన్నాను; అందుచేత నేను రాలేననెను. అప్పుడా దాసుడు తిరిగి వచ్చి యీ మాటలు తన యజమానునికి తెలియజేయగా, ఆ ఇంటి యజమానుడు కొపపడి - నీవు త్వరగా పట్టణపు వీధులలోనికిని సందులలోనికిని వెళ్లి, బీదలను అంగహీనులను కుంటివారిని , గ్రుడ్డివారిని ఇక్కడకి తోడుకొనిరమ్మని ఆ దాసునితో చెప్పెను. అంతట దాసుడు - ప్రభువా, నీకాజ్ఞాపించినట్టు చేసితిని గాని యింకను చోటున్నదని చెప్పెను. అందుకు యజమానుడు - నా ఇల్లు నిండునట్లు నీవు రాజమార్గములలోనికి కంచెలలోనికిని వెళ్ళి లోపలికి వచ్చుటకు అక్కడి వారిని బలవంతము చేయుము. ఏలయనగా పిలువబడిన ఆ మనుష్యులలో ఒకడును నా విందు రుచి చూడడని మీతో చెప్పుచున్నాననెను. - లూకా

14:17:24 యెరూషలేమమా; యెరూషలేమా ప్రవక్తలను చంపుచును నీ యొద్దకు పంపబడినవారిని రాళ్ళతో కొట్టుచును ఉండుదానా, కోడి తన పిల్లలను ఎన్నో మారు చేర్చుకొనవలెనని యుంటిని గాని మీరొల్లకపోతిరి. - మత్త 23:37-38

ఆయన పట్టణమునకు సమీపించినపుడు దానిని చూచి దాని విషయమై యేడ్చి - నీవును ఈ నీ దినమందైననూ సమాధాన సంబంధమైన సంగతులను తెలిసికొనిన యెడల నీకెంతో మేలు; గాని ఇప్పుడవి నీ కన్నులకు మరుగు చేయబడియున్నవి. - లూకా 19:41-42

---

మనము నేర్చుకొనుటకు పరిశుద్ధ లేఖనములు వ్రాయబడుటకు కారణభూతుడగుమనము వాటిని విని, చదివి, గుర్తు పెట్టుకుని, నేర్చుకుని, జీర్ణింప చేసుకొనునట్లుగా అనుగ్రహించినటువంటి, నీ పరిశుద్ధ వాక్యమునందలి ఓర్పు, ఆదరణలతో మేము హత్తుకుని, శాశ్వత జీవమును గూర్చిన ఆశీర్వాదకరమైన నిరీక్షణను పొందుటకు అనుగ్రహించిన మహిమకరమైన ప్రభువా, నీవు మా కనుగ్రహించిన మా రక్షకుడైన ఏసుక్రీస్తు నామములో ప్రార్ధిస్తున్నాము తండ్రీ ! ఆమెన్

సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవి గలవాడు వినునుగాక! - ప్రకటన 2:29